కర్నూలు | నంద్యాల వార్త

19 ఫిబ్రవరి , 2024 మంగళవారం పేజీలు 4

వైసీపీకి ఓటమి ఖాయం - మాజీ మంత్రి

చాగలమర్రి,ఫిబ్రవరి18, ప్రభాతవార్త:
రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానికి ఓటమి తప్పదని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ తెలిపారు. ఆదివారం స్థానిక ముత్యాలపాడు బస్టాండ్‌లోని 2వ వార్డులో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఎస్ అన్సర్ బాషా ఆధ్వర్యంలో భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ నాయుడుల సమక్షంలో ముల్లా అజీమొహిద్దీన్, సుల్తాన్, ఈదుల మల్లికార్జున రెడ్డిలతోపాటు 30 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరందరికి భూమా అఖిలప్రియ, భార్గవ్‌రామ్‌లు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమా కుటుంబం పై ఉన్న నమ్మకంతోనే తాలుకాలో వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నరన్నారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలం రోజు రోజుకు పుంజుకుంటుందన్నారు. పార్టీలో చేరిన వారికి అన్ని రకాలుగా సముచిత స్థానం కల్పిస్తామన్నారు. మరికొన్ని గ్రామాల్లో సర్పంచ్‌లు, వార్డు సభ్యులు టీడీపీలో చేరేందుకు ఉత్సాహం చూపిస్తున్నరన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ నరసింహారెడ్డి, నాయకులు కొలిమి ఉసేన్‌వలి, కొలిమి షరీఫ్, సల్ల నాగరాజు యాదవ్, జెట్టి నాగరాజు, గుత్తి నరసింహులు, అజీమ్, నూర్‌బాషా, బషీర్, వెంకటయ్య, కరీముల్లా, అబ్దుల్లా, రాంమోహన్, వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరెడ్డి ,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి పరీక్షలు పకడ్బందిగా నిర్వహించాలి

- 10 ప్రశ్నపత్రాలు సాంకేతిక పరిజ్ఞానంతో తయారీ
- ప్రశ్నపత్రం లీకైతే ఏ గది నుండి బయటకు వచ్చింది తెలుస్తుంది

నంద్యాల విద్య, ఫి బ్రవరి 18, ప్రభాతవార్తః
రాష్ట్రంలో మార్చి 18 నుంచి 30వ తేది వరకు నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టరు దేవానందరెడ్డి ప్రతే్యక ఉత్తర్వులు జారీచేసినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈఏడాది 10వ తరగతి ప్రశ్నపత్రాలను సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించారని తెలిపారు. ఏవరైన ఏ ప్రశ్నపత్రమైన లీక్‌చేస్తే అది ఎక్కడి నుంచి వచ్చింది. ఏ జిల్లా నుంచి, ఏ ఊరు నుంచి ఏ సెంటర్ నుండే కాకుండా ఏ పరీక్ష గది నుంచి ఏ విద్యార్థికి సంబంధించినది అని కూడ తెలిసిపోయేంత సాంకేతిక పరిజ్ఞానం ఈప్రశ్నపత్రంలో రూపొందించారని తెలిపారు. పరీక్షల్లో ఫెయిల్ అయి రెగ్యులర్ విద్యార్థుల కలిసి తరగతులకు హాజరయి వారిని కూడ రెగ్యులర్ విద్యార్థులుగానే పరిగణిస్తామన్నారు. మొత్తం 7 పరీక్షలుంటాయన్నారు. అన్నిసబ్జెక్టులు ఒక్కపేపర్‌గానే ఉంటాయి. భౌతికశాస్త్రం, జీవశాస్త్రం రెండుగా ఉంటాయి. 18వ తేది నుంచి ప్రారంభమయ్యే ఈపరీక్షల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షలు నిర్వహించాలని అదేశించారు. 18న ఫస్ట్ ల్యాంగేజి, 19న సెకండ్ ల్యాంగేజి, 20న ఇంగ్లీషు, 22న లెక్కలు, 23న ఫిజికల్ సైన్స్, 26న బయాలాజికల్ సైన్స్, 27న సోషల్ పరీక్షలు ఉంటాయన్నారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.45 గంటల వరకు నిర్వహిస్తారని మార్చి 31 నుంచి 10వ తరగతి మూల్యాంకణం అన్ని జిల్లా కేంద్రాల్లో నిర్వహించబడతాయని తెలిపారు.

"దోమలకు పలు ప్రాంతాలు ఆతిథ్యం ఇస్తున్నాయి.. దీంతో దోమలు విజృంభిస్తున్నాయి.. పంచాయతీ అధికారుల అలసత్వం పుణ్యమా అంటూ ప్రజలపై దోమలు దండయాత్ర చేస్తున్నాయి.. పాగపెడితే పోయే దోమలు మొండికేస్తుండటం ఇప్పుడు ప్రధాన సమస్యగా మారింది.. ఒక వైపు విష జ్వరాల విజృంభన.. మరోవైపు దోమల దండయాత్రతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.. దోమల నిర్మూలనకు మస్కిటోకాయిల్లు..క్రిమి సంహారక మందుల్లో కొత్త కొత్త ఉత్పత్తులు వచ్చినా.. దోమలపై వాటి ప్రభావం క్రమంగా తగ్గిపోయింది. అపరిశుభ్ర వాతావరణం దోమలకు స్వాగతం పలుకుతున్నాయి.. దోమకాటు వల్ల వ్యాపిస్తున్న బోధకాలు, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రాణాంతకం అవుతున్నాయి. ప్రస్తుతం జిల్లాలో జ్వరాల ప్రభావం ప్రబలుతుండడంతో పాటు మూలిగే వాడి నెత్తిన తాటి పండు పడిన చందంగా .. చలి జ్వరంతో బాధపడుతున్న ప్రజలపై దోమల ప్రభావం కూడా మరింతగానే చూపుతోంది"..

- ప్రాణి చిన్నదే.. హాని పెద్దది..
- దోమల నివారణలో జిల్లా పంచాయతీ అధికారుల అలసత్వం..
- ఎక్కడికక్కడే పేరుకుపోతున్న చెత్త, చెదారం..
- దోమలతో అల్లాడుతున్న జనం..పెరుగుతున్న జ్వరపీడితులు..
- జిల్లాలో డేంజర్ బెల్స్ మోగిస్తున్న డెంగ్యూ..

'దోమ అన్నాక కుట్టక తప్పదు.. కుట్టాక దద్దుర్లు రాక తప్పదు! అని వార్యమగు ఈ విషయం గురించి శోకింప తగదు'.. జనన మరణాల గురించి భగవద్గీతలో చెప్పిన శ్లోకాన్ని ప్రస్తుతమున్న పరిస్థితులకు తగ్గట్లు మార్చేసుకుని.. ప్రజలు ఇలా సర్దుకుపోతున్నారు..

• వివరాలు 2లో



దోమకు.. ఆతిథ్యం..!

కోసిగి, ప్రభాతవార్త :

ఇర్ఫాన్ మృతికి కారకులైన కళాశాల యాజమాన్యాన్ని.. అరెస్టు చేయాలి

– ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్

కర్నూలు విద్య, ఫి బ్రవరి 18, ప్రభాతవార్తః
ఇర్ఫాన్ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన ఎస్సార్ జూనియర్ కళాశాల యాజమాన్యాన్ని అరెస్టుచేసి ఎస్సార్ కళాశాల గుర్తింపును రద్దుచేయాలని విద్యార్థి తల్లిదండ్రులు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహిళా సంఘాల అధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగప్ప, అబ్దుల్లా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సోమన్న, షాబీర్, మహిళా సంఘం నాయకులు పట్నం రాజేశ్వరీ, విజయలక్ష్మీలు మాట్లాడుతూ ఇర్ఫాన్ అనే విద్యార్థి సంక్రాంతి సెలవుల తరువాత కళాశాలకు వచ్చిన తరువాత 100 శాతం ఫీజు కడితేనే క్లాసులకు అనుమతి ఇస్తామని పలుమార్లు క్లాస్ బయట ఉదయం నుండి సాయంత్రం వరకు నిలుచోబెట్టడంతో ఇర్ఫాన్ మనస్థాపానికి అందరి పిల్లల ముందు నన్ను తక్కువగా చిత్రీకరించినందుకు ఇర్ఫాన్ ఒంటరిగా లోనై ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఆత్మహత్య చేసుకున్న విషయం తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం ఇప్పవరకు కూడ సమాచారం ఇవ్వలేదంటే దీనిలో మతలబు ఉందని, దీంతో పాటు ప్రధాన కారణం ఫీజుల వేధింపులేనని పేర్కొన్నారు.

2లో

నియంత పాలనకు స్వస్తి పలకండి - డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి

బేతంచెర్ల,ఫిబ్రవరి18, ప్రభాతవార్త:
రాష్ట్రంలో కొనసాగుతున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియంత పాలనకు స్వస్తి పలికి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి అధ్యక్షతన జరిగిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు పూల మాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాల నుండి కొత్తబస్టాండ్ వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా గల దుకాణాల్లో ఉన్న ప్రజలతో ఆయన మాట్లాడుతూ బాబు షూరిటీ

భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రకటించిన మిని మేనిఫెస్టో సూపర్‌సిక్స్ పథకాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మరో రెండు నెలల్లో జరగనున్న ఎన్నికలు విశ్వసనీయతకు, నియంతకు మధ్య పోరువంటిందని ప్రజలు నియంతను చిత్తు చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ప్రజల్లో నుండి పుట్టిన పార్టీ అని వైఎస్సార్‌సీపీ నియంత ఆలోచనతో పుట్టిన పార్టీ అని దీనిని చిత్తు చిత్తుగా ఓడించకపోతే భావితరాల భవిష్యత్తు ఇబ్బందుల్లో పడే పరిస్థితి ఏర్పడుతుందని ప్రతిఒక్కరు గుర్తించాలన్నారు. అలాగే ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తన ఇంటికి రాజమార్గాన్ని ఏర్పాటు చేసుకున్నారుగాని దళిత, గిరిజన, మైనార్టీ వర్గాలు నివసించే ప్రాంతాల్లో అభివృద్ధి శూన్యమని ఇది రైతుబిడ్డకు, దొరబిడ్డకు జరుగుతున్న ఎన్నికల్లో పెత్తందార్ల ఆలోచన కలిగిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని ప్రజలు ఇంటికి సాగనంపడం ఖాయమని ఆయన అన్నారు. అలాగే కార్యకర్తలు, నాయకులు ఈ రెండు నెలలు పార్టీ విజయం కోసం అహర్నిశలు పనిచేయాలని హితవు పలికారు. ఆయనతోపాటు నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి, సలహాదారు తిరుమలేష్ చౌదరి, పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నం సుధాకర్, మండల చైర్మన్ ఉన్నం చంద్రశేఖర్, బుగ్గానిపల్లె రమేష్, జాకీరుల్లాబేగ్, రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, మేకల నాగరాజు, రూబెన్, బీసీసెల్ అధ్యక్షులు ఎర్రమల నాయుడు, నారాయణస్వామి, కౌన్సిలర్లు రామాంజనేయులు, రామగోపాల్, ఆవుల రామకృష్ణ, బీసీసెల్ పట్టణ అధ్యక్షులు టైలర్ రాముడు, నాగేశ్వరరెడ్డి, వెంకటేశ్వర గౌడ్, లోకేష్ గౌడ్, రాధాకృష్ణ, ఆవుల రాజు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీమ ప్రజలకు నిరాశ కలిగించిన.. సిఎం సిద్ధం సభ..!

రాయలసీమలో అన్ని ప్రాంతాలను కలుపుకుని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సిద్ధం సభ సీమ ప్రజలకు నిరాశ కలిగిందని చెప్పొచ్చు. ఆదివారం అనంతపురం జిల్లాలో రాప్తాడు వేదికగా 250పైన ఎకరాలలో మూడవ సిద్ధం చివరి సభ గతంలో ఎన్నడూ.. ఏనాడు.. ఏ నాయకుడు.. చేయని విధంగా రాజకీయ చరిత్రలో కనీవినీఎరుగని వేదికగా లక్షల్లో వైకాపా శ్రేణులు, అభిమానులను ప్రభుత్వం తరలించి సిద్ధం సభ విజయవంతంగా జరిపించారు. కానీ సీమప్రజలకు మాత్రం సిద్ధం సభ నిరాశే కలిగించిందని చెప్పొచ్చు.

ఆదోని,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త
గత పదిరోజుల నుండి సిద్ధం సభకు సంబంధించి సోషల్ మీడియాలలో రాయలసీమకు ఈ సభ చాలా ముఖ్యం, కరువులో ఉన్న సీమ ప్రాంతాల వాసులకు ముఖ్యమంత్రి ప్రత్యేకమైన మేనిఫెస్టోను అమలుపరచనున్నారు, రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ, ఆంధ్రరాష్ట్ర ప్రజలకు వచ్చే ఎన్నికలకు సంబంధించి మేనిఫెస్టోను కూడా విడుదల చేయనున్నారని అనేకమైన వాగ్దానాలను ముఖ్యమంత్రి చేయబోతున్నారని అధికార వైకాపా సోషల్ మీడియాలలో పదిరోజుల నుంచి ఊదరగొట్టారు. రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా సీమ వాసులు ముఖ్యమంత్రి మాటలు వినేందుకు లక్షల మంది అభిమానులు సిద్ధం సభకు వెళితే కోట్ల మంది ప్రజలు టివీల ముందు, చరవాణికి అతుక్కుపోయారు. సిద్ధం గంటసేపు సభలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యలు సైకిల్ బయటే ఉండాలి..గ్లాసు సింక్‌లో ఉండాలి..ఫ్యాన్ కింద మనం ఉండాలి..పేదవాళ్లు, పెత్తందారులు మధ్య పోటీ పేదవాళ్ల కోసం నేను 125సార్లు బటన్లు నొక్కాను ఈ పేదోడి ప్రభుత్వం కోసం మీరు మరొక్కసారి రెండు బటన్‌లు నొక్కండి. యాభై ఇళ్లకు ఒక వాలంటీర్ ఉన్నారు మీ బిడ్డ..మీ అన్న..మీ తమ్ముడు..అంటూ, 14ఏళ్లు ప్రభుత్వాన్ని నడిపినటువంటి ముఖ్యమంత్రి బాబు చేసిందేమీ లేదు ఈ ఒక్కసారి సైకిల్‌ని మడత పెడితే సైకిల్‌ను శాశ్వతంగా తరిమికొట్టినట్టే. పద్మవ్యూహంలో చిక్కుకోవడానికి ఇక్కడ ఉంది అభిమన్యుడు కాదు..అర్జునుడు..అంటూ ఇలా పాత చింతకాయ పచ్చడి మాటలు తప్ప ఆంధ్రప్రజలకు, సీమవాసులకు వచ్చే ఎన్నికల్లో ఏం అమలు చేస్తారో చెప్పలేకపోయేసరికి సొంత కార్యకర్తలు సైతం నిరాశకు లోనయ్యే పరిస్థితి ఈ సిద్ధం సభ దక్కించుకుంది అని చెప్పొచ్చు. ఇక ఆంధ్ర ప్రజలు, రాయలసీమ వాసులు ఈ సిద్ధం సభను ఏ కోణంలో తీసుకుంటారో వేచి చూడవలసిందే మరి..?

మహాశివరాత్రి ఏర్పాట్లను పకడ్బందిగా చేయండి: దేవదాయశాఖ కమీషనర్

శ్రీశైలంప్రాజెక్టు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త
శ్రీశైలమహాపుణ్యక్షేత్రంలో ఈ నెల 21వ తేదిన జరగబోవు మహాకుంభాభిషేకం, మరియు మహాశివరాత్రి ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ఆదివారంనాడు ఏపి దేవదాయశాఖ కమీషనర్ ఎం.సత్యనారాయణ స్పష్టం చేసారు. క్షేత్రంలోని బ్రమరాంభా అతిదిగృహంలో దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు, అయా విభాగాల అదికారులు, అర్చకస్వాములతో, తహశీల్దార్ గుర్రప్, సర్కిల్ ఇన్స్‌పేక్టర్ ప్రసాద్ తదితరులతో క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ మఖ్యంగా ఆలయంలోని గర్భాలయాల విమానాలకు, ఆలయ రాజగోపురాలకు, ఉపాలయాల గోపురాలకు, పంచమఠాలకు ఏర్పాటు చేసిన పరంజాలు దృఢంగా ఉండే విధంగా సరిచూసుకోవలన్నారు. అన్ని విభాగాల అదికారులు ఎప్పటికప్పుడు ఆయా ఏర్పాట్లను సరిచూసుకుంటూ ఎటువంటి లోపాలు లేకుండా కుంభాభిషేక మహోత్సవాన్ని జరిపించలన్నారు. మహకుంభాభిషేకం సందర్భంగా సంప్రదాయ రితిలో ఆలయ ప్రాంగణాన్ని అలంకరించాలన్నారు. కుంభాభిషేక సమయంలో ఆలయ వేళలు మొదలైనవాటిని ఆలయ ప్రసార మాధ్యమాల ద్వారా భక్తులకు ఎప్పటికప్పుడు తెలియపరచలన్నారు. అనంతరం మార్చి01వ తేది నుండి 11వ తేది వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలను జిల్లా యంత్రాంగ సహయ సహకారాలు తీసుకోని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆయా ఏర్పాట్లు ఉండలన్నారు. భక్తుడు కూడా సౌకర్యవంతంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని క్షేమంగా తిరిగివెళ్లే విధంగా అదికారులందరు కూడా సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు శివప్రసాద్, అమ్మవారి ప్రధానార్చకులు మార్కండేయశాస్త్రి, వేదపండింతులు గంటి రాధకృష్ణ శర్మ, అధ్యాపక పూర్ణానందరం, ఈఈ

రామకృష్ణ, ఏఈఓలు మొహన్, ఎం.హరిదాసు, శ్రీశైలప్రభ సంపాదకులు డా.సి.అనిల్‌కుమార్, ప్రజాసంబందాల అదికారి టి.శ్రీనివాసరావు, భద్రత విభాగం పర్యవేక్షకులు కె.అయ్యన్న తదితర సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీలో చేరిన మహేష్‌బాబు అభిమానులు

కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్తః
కర్నూలు నగరంలోని సూపర్ స్టార్ కృష్ణ, మహేష్‌బాబు అభిమానులు కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జి టీజీ భరత్‌కు మద్దతు ఇచ్చి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా టీజీ భరత్ మాట్లాడుతూ మహేష్‌బాబు అభిమానులు తనకు మద్దతు ఇవ్వడం సంతోషకరమన్నారు. కుల, మతాలకు అతీతంగా హీరోలను అభిమానించినట్లే ప్రజా సేవ చేసే తనను కూడ కుల, మతాలకతీతంగా ఎన్నుకోవాలని కోరారు. సూపర్ స్టార్ కృష్ణ, మహేష్‌బాబు అభిమానులకు తాను అండగా ఉంటానని హామి ఇచ్చారు. స్టార్ హీరోల సినిమాల విడుదల సమయంలో రాజకీయాలు చేస్తున్నారని టిక్కెట్ల విషయంలో పూర్తిగా ఫ్యాన్స్‌కే వదిలేయాలన్నారు. రాజకీయాలు చేయడం వల్ల అభిమానులు కొట్టుకునే పరిస్థితులు వచ్చాయన్నారు. యువతకు ఉద్యోగాలు ఎంతో అవసరమన్నారు. కర్నూలులో తనను గెలిపిస్తే కర్నూలుకు పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానని హామి ఇచ్చారు. ప్రతి మూడు నెలలకు, ఆరు నెలలకోకసారి జాబ్‌మేళా నిర వ్హిస్తానని పేర్కొన్నారు. యువత అందరిలో చైతన్యం తీసుకురావాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో అభిమానులు అహమ్మద్, సురేష్, రవికుమార్, సమీర్, మధు, సలీం, రెడ్డి, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీమఠంలో ఘనంగా మధ్వనవమి వేడుకలు

మంత్రాలయం,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో మధ్వనవమి వేడుకలు ఆదివారం ఘనంగాజరిగాయి. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా పీఠాధిపతి ఉదయం నుండే శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష ఫల పంచామృతాభిషేకం చేశారు. అనంతరం శ్రీమఠం ప్రకారంలో అశేష భక్తులమధ్య మధ్వ రథోత్సవం నిర్వహించారు. భవిష్యత్ పాఠాలపై ఊంజల మంటపంలో శ్రీమఠం పండితులతో భక్తులకు ప్రవచనాలు అందించారు. మధ్వ నవమి ప్రత్యేకతను పీఠాధిపతి తమ అనుగ్రహ సందేశంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఏఏఓ మాధవశెట్టి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి, అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

బటన్ నొక్కే ముఖ్యమంత్రికి.. కాలం చెల్లింది..

విజన్ ఉన్న నాయకుడితోనే రాష్ట్రం అభివృద్ధి : నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర

నందికొట్కూరుటౌన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త ః
బటన్ నొక్కే ముఖ్యమంత్రికి కాలం చెల్లిందని, విజన్ ఉన్న నాయకుడితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అది చంద్రబాబుతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి అన్నారు. అదివారం పట్టణంలో నిర్వహించిన ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమంలో మాండ్ర మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలతో అందలమెక్కిన వైసీపీ యువతకు తీరని అన్యాయం చేసిందన్నారు. అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని నమ్మించి నట్టేట ముంచారన్నారు. మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు విజన్ ఉన్న నాయకుడని, హైటెక్ రంగాన్ని గ్రామీణ యువతకు దగ్గర చేసింది చంద్రబాబు నాయుడే నన్నారు. చంద్రబాబు హయాంలో విదేశీ విద్యను ప్రోత్సహించారన్నారు. టీడీపీ పాలనలో యువత అభివృద్ధిలోకి వచ్చిందన్నారు. కంప్యూటర్ రంగంలో యువత లక్షల రూపాయల జీతాలను తీసుకుంటున్నారంటే, అ ఘనత టీడీపీదేనన్నారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక స్టేటస్ సాధిస్తానని చెప్పిన సీఎం జగన్మోహన్ రెడ్డి, కేంద్రం వద్దకు వెళ్లి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ముందు తన తలను వంచి తనపై ఉన్న కేసులను మాఫీ చేయాలని వేడుకుని వచ్చారన్నారు. రాజధాని లేకుండా పదవీకాలం పూర్తి చేసిన ఘనత ఒక్క జగన్మోహన్‌రెడ్డికే..

2లో

దోమకు ఆతిథ్యం..!

(మొదటి పేజీ తరువాయి) :
దోమ(మశకం).. బతికేది కేవలం 20రోజులు నుంచి 30 రోజులే.. అయితే చప్పట్లు కొడితే చచ్చిపోయే ఈ చిన్న ప్రాణి ఇప్పుడు అన్ని ప్రాంతాల ప్రజలను కబడ్డీ ఆడేస్తోంది.. పిసినారి చేత కూడా డబ్బులు ఖర్చు పెట్టిస్తోంది.. దోమల నియంత్రణ కోసం సంస్థగత సంఘాలు ఏడాదికి భారిగానే ఖర్చు పెడుతున్నారు..అంతేకాక ప్రతి కుటుంబం దోమల నివారణకు నెలకు రూ.500ల నుండి రూ.600ల వరకు ఖర్చు చేస్తున్నా.. ఫలితం లేకుండా పోతోందని ఆరోగ్యశాఖతో పాటు, పలు స్వచ్ఛంద సంస్థలు చేసిన అధ్యయనంలో వెల్లడైనట్లు సమాచారం..

జిల్లా కేంద్రంతో పాటు పలు ప్రాంతాల్లో దోమల టార్చర్ మొదలైంది.. రాత్రిళ్లు అయితే వీర విజృంభణే.. గుంపులు గుంపులుగా వస్తున్నాయి.. పైగా గత వారం పది రోజులుగా జిల్లాలో దోమల దండయాత్ర మొదలైందని చెప్పవచ్చు.. గతంలో సీజనల్‌గా మాత్రమే కనిపించే దోమలు, ఇప్పుడు సీజన్‌తో సంబంధం లేకుండా వచ్చేస్తున్నాయి.. ఎన్నడూ లేని పరిస్థితుల కారణంగా దోమల విజృంభిస్తున్నాయి.. తక్కువ ఉష్ణోగ్రతల కారణంగా శరవేగంగా వృద్ధి చెందుతున్న దోమలు, ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్నాయి.. ఎనాఫిలిస్, కూలెక్స్ వంటి దోమలు పగటి పూట ఇళ్లలోనే మకాం వేసి రాత్రిళ్లు స్వైరవిహారం చేస్తుండడంతో జనాలు వ్యాధుల బారిన పడుతున్నారు..

దడ పుట్టిస్తున్న దోమలు:
మనుషులకు సంక్రమించే వ్యాధుల్లో ఎక్కువుగా దోమ కాటువల్లే సంభవిస్తున్నాయి.. వ్యాధి కలిగిన జీవిని దోమ కుట్టి ఆరోగ్యంగా ఉన్న మరో జీవిని కుట్టడం ద్వారా వైరస్ వ్యాప్తి చెందేలా చేస్తాయి.. వీటి ద్వారా మలేరియా, బోధకాలు, చికున్‌గున్యా, డెంగ్యూ, ఎల్లో ఫీవర్ వంటి వ్యాధులు సంక్రమిస్తాయి.. ప్రస్తుత వర్షాకాలంలో దోమల వల్ల ప్రతి ఇంట్లో జనం జ్వరాల బారిన పడటం అధికమైంది.. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా దగ్గు, జలుబు, విష జ్వరాలు జిల్లాను వణికిస్తున్నాయి.. కేవలం పట్టణాల్లోనే కాదు పల్లెల్లో కూడా ఇలాంటి పరిస్థితే నెలకొంది.. గతంలో దోమలు ఆయా కాలం, వాతావరణ పరిస్థతులను బట్టి ఉధృతంగా ఉండేవి.. అయితే ఇటీవల అన్ని కాలాల్లోనూ, అన్ని వేళల్లోనూ దోమలు ఉంటున్నాయి..

దోమల ఆవాసాలుగా ఖాళీ స్థలాలు:
పారిశుద్ధ్యంపై మునిసిపాలిటిలు, పంచాయతీల నిర్లక్ష్యం దోమల ఉధృతి పెరగడానికి కారణమవుతోంది.. ముఖ్యంగా ఖాళీ స్థలాల్లో నిల్వ ఉంటున్న నీరు, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయడం, ఫాగింగ్, స్ప్రేయింగ్ సరిగా చేయకపోవడం వల్ల దోమలు ఎక్కువగా పెరుగుతున్నాయి.. దోమల నివారణకు మలాథియాన్ స్ప్రేయింగ్ క్రమంగా చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.. అధికారుల నిర్లక్ష్య ధోరణితో ప్రలజు మస్కిటో కాయిల్స్, రిపెల్లెంట్స్ వంటి వాటిని ఉపయోగిస్తున్నారు.. దీని వల్ల శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వైద్యులు ఒక వైపు చెబుతున్నా తప్పని పరిస్థితి ఏర్పడుతోంది.. దోమలను శాశ్వతంగా వదిలించుకోవడం అంత సులభం కాకపోవడంతో తాత్కాలిక ఉపశమనానికి పెట్టే ఖర్చు తెలియకుండానే వేలకు చేరిపోతోంది.. అటు దోమలు సైతం ప్రజలు చేస్తున్న నివారణ చర్యలను ధీటుగానే ఎదుర్కొంటున్నాయి.. దోమల నివారణకు మునిసిపాటిటిలు, నగరు పంచాయతీ, గ్రామ పంచాయతీ సంస్థలు చేసే ఫాగింగ్ ఓ పథకం ప్రకారం లేకపోవడంతో వాటి విజృంభన మరింత పెరిగింది.. ఇందుకు ప్రజలు కాయిల్స్ ప్రయోగించడం, అవి పనిచేయకపోవడంతో లిక్విడ్, మస్కిటోబ్యాట్స్ వాడకం పెంచారు.. ఇలా ఒక్కొ కుటుంబం దోమల బెడద నుంచి తప్పించుకునేందుకు ప్రతి నెల డబ్బులు ఖర్చు పెడుతున్నారు..

దోమ జీవిత కాలం 20 నుంచి 30 రోజులు:
దోమల జీవితకాలం చాలా తక్కువే.. ఓ దోమ 20 నుంచి నెల రోజుల వరకే బతుకుతుంది.. కానీ ఒకే సమయంలో వేల సంఖ్యలో గుడ్లుపెడుతుంది.. వాటి నుంచి పిల్ల దోమలు బయటకు రావడానికి 7 రోజుల పడుతుంది.. ఆ లోపు యాంటీ లార్వా ఆపరేషన్ చేస్తేనే దోమల ఉత్పత్తిని నివారించగలం.. కానీ సరైన సమయానికి మందులు చల్లకపోవడంతో దోమలు వీరవిహారం చేస్తున్నాయి..పంచాయతీ పాలక సంస్థలు దోమల నియంత్రణ చర్యలు సక్రమంగా తీసుకోవడం లేదని విమర్శలున్నాయి.. ముఖ్యంగా యాంటీ లార్వా ఆపరేషన్, ఫాగింగ్ వంటివి విఫలం అవుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..

దోమపోటు..నిద్రలేని రాత్రిళ్లు:
శివారు ప్రాంతాలనుంచి అన్ని ప్రాంతాల వరకు అన్ని చోట్లా దోమలు విజృంభిస్తున్న పరిస్థితి మరీ తీవ్రంగా ఉంది. దోమపోటుతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు.. అయితే ప్రభుత్వ విభాగాలతో పాటు, ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటిస్తేనే దోమల నివారణ సాధ్యమవుతుంది.. డ్రైనేజీ కాలువలు, నీటి పంపులు, ఇంటి పరిసరాల్లో టైర్లు, పూల కుండీలు, పాల బకెట్లు ఖాళీ స్థలాల్లో కొబ్బరి బోండాల్లో ఉండే నీటిలో దోమలు వృద్ధి చెందుతాయని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపడితే దోమల నివారణ సగం పూర్తయినట్లే అని వైద్యులు, పంచాయతీ అధికారులు సూచిస్తున్నారు..

ఇర్ఫాన్ మృతికి కారకులైన కళాశాల యాజమాన్యాన్ని అరెస్టు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) : కళాశాల యాజమానాన్ని వెంటనే అరెస్టుచేసి, కళాశాల గుర్తింపును రద్దుచేసి ఇర్ఫాన్ కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఇర్ఫాన్ కుటుంబాన్ని కలుపుకొని అందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు అమర్ సాయి, ఉదయ్, నగర నాయకులు అబుబక్కర్, యోగి, మల్లేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు మునిస్వామి, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

బటన్ నొక్కే ముఖ్యమంత్రికి.. కాలం చెల్లింది..

(మొదటి పేజీ తరువాయి) : చెల్లిందన్నారు. ఎక్కడ కూడా ఏ ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని, కేవలం డబ్బు సంపాదన కోసమే ఈ ఐదేళ్ల కాలాన్ని వాడుకున్నారన్నారు. బీసీలకు తీరని అన్యాయం చేసిన వైసీపీకి బుద్ధి చెప్పాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన అళ్లగడ్డ యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మద్యం ముసుగులో దోచుకున్నది చాలక, చివరకు గంజాయి వ్యాపారానికి తెర లేపారన్నారు. వైసీపీ హయాంలో పాలన ఛిన్నాభిన్నమైందని, ఎన్నడూ లేనివిధంగా అళ్లగడ్డలో గంజాయి వ్యాపారం జోరుగా సాగుతుందన్నారు. చాలా మంది ఉపాధ్యాయులు ఈ విషయంపై అందోళన చెంది ఎలాగైనా గంజాయి సరఫరాకు అడ్డుకట్ట వేయాలని తనను సంప్రదించారన్నారు. యువతను అదుకుం టామని అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వారిని అదుకోవడం పక్కన ఉంచి యువతకు గంజాయి అందుబాటులో ఉంచి వారి జీవితాలతో అడుకుంటుందన్నారు. యువతకు అన్ని విధాలా అండగా ఉన్నది ఒక్క తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. సీనియర్ టీడీపీ నేత గౌరు వెంకటరెడ్డి మాట్లాడుతూ మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువతకు తమ ఓటు ఒక మంచి నాయకుడికి వేస్తే అది ఒక మంచి జ్ఞాపకంగా చిరకాలం గుర్తు ఉంటుందన్నారు. 1983లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసిన వారు చాలా గర్వంగా చెప్పుకునేవారన్నారు. రాజధాని నిర్మాణం కోసం విజన్ ఉన్న చంద్రబాబునాయుడు రైతులను ఒప్పించి పొలాలను సేకరిస్తే, అలాంటి రాజధానే లేకుండా ఐదేళ్ల జగన్మోహన్‌రెడ్డి పాలన చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలకు ఒకవైపు పథకాలు ఇస్తున్నామని చెప్పుకునే వైసీపీ ప్రభుత్వం మద్యం, పన్నుల రూపంలో ఇచ్చిన మొత్తాన్ని ప్రజల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తుందన్నారు. యువతకు, మహిళలకు, రైతులకు అండగా ఉంటే టీడీపీని గెలిపించాలని గౌరు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌సి సెల్ అర్గనైజింగ్ కార్యదర్శి గిత్తా జయసూర్య, టీడీపీ నాయకులు ప్రసాద్‌రెడ్డి, మాండ్ర సురేంద్రనాథరెడ్డి, మూర్తుజావలి, జాకీర్‌బాష, మద్దిలేటి, షకీల్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

విఖ్యాత్‌రెడ్డి ప్రత్యేక పూజలు

చాగలమర్రి,ఫిబ్రవరి18,ప్రభాతవార్త: మండలంలోని మూడురాళ్లపల్లె గ్రామంలో జరుగుతున్న శ్రీ విఘ్నేశ్వర,శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి,శ్రీ సాయిబాబా,వీరభద్రస్వామి,ఆంజనేయస్వామి విగ్రహ ప్రాణప్రతిష్ఠల వేడుకల సందర్భంగా ఆళ్లగడ్డ నియోజకవర్గం టీడీపీ యువ నాయకులు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు మూడురాళ్లపల్లె గ్రామానికి చేరుకుని పూజలు నిర్వహించారు.గ్రామానికి చేరుకున్న ఆయనకు గ్రామపెద్దలు,పూజారులు స్వాగతం పలికి సన్మానించారు.ఆయన వెంట నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను హింసించే ఈప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

– సిఎం మాట తప్పారు, మడమ తిప్పారు : ఏపీటిఎఫ్ నాయకులు

నంద్యాల విద్య, ఫిబ్రవరి 18, ప్రభాతవార్తః ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు సంబంధించి 21 వేల కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాలని మాట ఇచ్చి మాట తప్పి మడమ తిప్పిన ముఖ్యమంత్రికి వచ్చే ఎన్నికల్లో మా తడఖా ఏమిటో చూపిస్తామని ఏపీటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శివయ్య, రామచంద్రారెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం ఏపిటిఎఫ్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ ముఖ్యమంత్రి సిపిఎస్‌ను రద్దుచేస్తామన్నారు, రద్దుచేయకపోగా జిపిఎస్ అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి నష్టం కలిగింప చేస్తున్నారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు రావాల్సిన బకాయిలు చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. 2023 జూలై 1 నుంచి 12వ పిఆర్సీని అమలుచేయాల్సి ఉండగా కమిటీని వేశారు కమిటీని పనిచేయకుండా చేశారని అరోపించారు. 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని డిమాండ్ చేశారు. వివిధ రకాల యాప్‌లతో ఉపాధ్యాయులను మానసికంగా వేదిస్తున్నారని ఆరోపించారు. పాఠశాలకు నిర్వహణ గ్రాంట్‌ను విడుదల చేయకపోవడంతో హెచ్ఎంలే స్వాతాహాగా ఖర్చుచేయాల్సి వసో ్తందన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే భారీ ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వీరేశ్వర్‌రెడ్డి, దస్తగిరి, బాష, తిమ్మారెడ్డి, రంగనాయకులు, బివి సుబ్బారెడ్డి, పుల్లయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.2లక్షలకు టెంకాయల వేలంపాట

ఆస్పరి,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త : మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో వెలుగొందుతున్న శ్రీ దస్తగిరి స్వామి 268వ ఉరుసు సందర్భంగా టెంకాయల వేలంపాటను దర్గా కమిటీ సభ్యులు వెంకటరెడ్డి,నర్సిరెడ్డి,వెంకటరామయ్య,దర్గా వంశీకుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ నెల 26,27,28వ తేదీల్లో దస్తగిరి స్వామి ఉరుసు ఉత్సవాలు జరుగనున్నట్లు తెలిపారు. ఈ వేలంపాటకు 6మంది పాటదారులు పాల్గొనగా పోటాపోటీగా సాగిన వేలంపాటలో గుంజుపల్లి గ్రామానికి చెందిన షాదిక్ రూ.2లక్షలకు పాటపాడి దక్కించుకున్నారు. టెంకాయల వేలంపాట హోరాహోరీగా జరిగింది. గత ఏడాది రూ.2లక్షల67వేలకు పోగా ఈ ఏడాది రూ.2లక్షలకు పాటపాడగా దర్గాకు రూ.67వేలు నష్టం వచ్చినట్లు వారు తెలిపారు. ఈ ఏడాది వర్షాలు లేక కాలం సరిగా లేకపోవడంతో గతేడాది కంటే ఈ ఏడాది టెంకాయల వేలం తక్కువగా పలికిందని తెలిపారు. ఈ వేలంపాటలో దర్గా వంశీకులు సత్తార్ సాహెబ్,రోషన్ పీరా సాహెబ్,మహమ్మద్ హుస్సేన్ సాహెబ్,హఫీజ్ రహంతుల్లా సాహెబ్,దాదాపీరా సాహెబ్,శంషుద్దీన్ సాహెబ్,శంషుద్దీన్ భాషా,మాసుం పీరా సాహెబ్,గ్రామపెద్దలు మల్లికార్జునరెడ్డి,మనోహర్‌రెడ్డి,కొండయ్య,నరసింహులు,కాశీం తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు తరలివెళ్లిన నాయకులు

చాగలమర్రి,ఫిబ్రవరి18,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల శంఖరావానికి సమరశంఖం పూరించి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో ఆదివారం నిర్వహిస్తున్న సిద్ధం సభకు చాగలమర్రి మండలం నుండి భారీ ఎత్తున వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు.ఈ సందర్భంగా జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ షేక్ బాబులాల్,మండల అధ్యక్షులు వీరభద్రుడు,మండల పార్టీ అధ్యక్షులు జి.కుమార్‌రెడ్డి,చక్రంబీడీ పొడ్రైటర్,ప్రముఖ రియల్‌ఎస్టేట్ వ్యాపారవేత్త ముల్లా షబ్బీర్ అహమ్మద్,వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు గొడిగనూరు ఎంపిటిసి పత్తి నారాయణ,మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి,పార్టీ ఉపాధ్యక్షులు ముల్లా ఖాదర్ బాషా,పలు గ్రామాల నాయకులు తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నాయకుడు జగనన్న ఒక్కడే ఇచ్చిన పిలుపు మేరకు ప్రతిపక్ష పార్టీల నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా,రాష్ట్రం పిక్కటిల్లేల్లా లక్షలాది మంది నాయకులు,కార్యకర్తలు,ప్రజలు స్వచ్ఛందంగా రాష్ట్రం నలుమూలాల ప్రాంతాల నుండి ఎన్నికల సిద్ధం సభకు తరలిరావడం శుభసూచికమన్నారు.చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ నుండి సుమారు పది బస్సులు,50కార్లు,మండలంలోని అన్ని గ్రామాల నుండి 20 బస్సులు,100కార్లల్లో సిద్ధం సభకు తరలివెలుతున్నామన్నారు.వీరందరికి భోజన సదుపాయాన్ని జమ్మలమడుగు,తాడిపత్రి,రాప్తాడు ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు.ఈ సభకు మండలం నుండి సుమారుగా 4వేల మంది తరలివెలుతున్నట్లు తెలిపారు.మండలంలోని సాగునీటి సంఘం అధ్యక్షులు శేషురమేష్,సర్పంచ్‌లు ప్రతాప్‌రెడ్డి,బంగారు షరీఫ్,మౌలిబాషా,మేట్ల మహేశ్వరి,బొల్లవరం శ్రీనివాసరెడ్డి,బీపాటి సంజీవరాయుడు,లక్ష్మిరెడ్డి, ఫయాజ్, వెంకటసుబ్బారెడ్డి, రమణారెడ్డి,బాలకృష్ణ,నరసింహారెడ్డి,ఉపసర్పంచ్ మహమ్మద్ సోహెల్,సింగిల్‌విండో అధ్యక్షులు దస్తగిరి,చిన్న నాయుడు,మల్లారెడ్డి తదితర నాయకులు,కార్యకర్తలు తరలివెళ్లారు.

హోరాహోరీ కబడ్డీ బండలాగుడు పోటీల్లో విజేతలు వీరే

బేతంచెర్ల,ఫిబ్రవరి18,ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురంలో వెలసిన సయ్యద్ అల్లబకాష్ మియా ఉరుసు సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ప్యాపిలికి చెందిన గీతమధురై జట్టు,బండలాగుడు పందెంలో పి.రుద్రవరం వృషభరాజములు విజేతలుగా నిలిచాయి.ఆదివారం ఈ పోటీలు ముగియడంతో విజేతలైన జట్లకు దాతలు బహుమతులను అందజేశారు.కబడ్డీ పోటీల్లో 22 జట్లు పోటీపడగా ప్యాపిలికి చెందిన మధురై జట్టు మొదటి విజేతగా నిలిచి రూ.35వేలు,హంటర్స్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి రూ.20వేలు,జెఎస్ఎల్ మహబలి జట్టు మూడవ స్థానంలో నిలిచి రూ.10వేలు,మల్కాపురం చందు జట్టు నాల్గవ స్థానంలో నిలిచి రూ.6వేలు కైవసం చేసుకున్నాయి. అలాగే బండలాగుడు పోటీల్లో 8జతల వృషభ రాజములు పోటీపడగా కర్నూలు జిల్లా పి.రుద్రవరంకు చెందిన యల్ల గౌడ్ వృషభరాజములు మొదటిస్థానంలో నిలిచి రూ.20వేలు,ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన సుధాకర్ వృషభరాజములు రెండవ స్థానంలో నిలిచి రూ.10వేలు,క్రిష్ణగిరి మండలం ఆలంకొండకు చెందిన మునిరంగ యాదవ్ వృషభరాజములు మూడవ స్థానంలో నిలిచి రూ.5వేలు నగదును కైవసం చేసుకున్నాయి.ఈ పోటీల్లో పాల్గొన్న వృషభరాజముల యజమానులకు దాతలు నగదును అందజేయడం జరిగింది.

మానవసేవయే..మాధవసేవ..

:– హోళగుందలో చలివేంద్రం ఏర్పాటు
:– ప్రజాసేవకుడు,టిడిపి సీనియర్ నాయకుడు ఎల్లార్తి బోయ మల్లికార్జున

హోళగుంద,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త : మానవసేవయే..మాధవసేవ..అని ప్రజాసేవకుడు,టిడిపి సీనియర్ నాయకుడు ఎల్లార్తి బోయ మల్లికార్జున అన్నారు. ఆదివారం హోళగుందలో స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలివేంద్రానికి పూజలు నిర్వహించి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం బోయ మల్లికార్జున మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు,విద్యార్థులు,ప్రయాణికులకు దప్పికను తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ప్రజలకు నీటిని వృధా చేయకుండ తమ దాహాన్ని తీర్చుకోవాలని సూచించారు. అలాగే శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవం,లంకాదహనం కార్యక్రమాన్ని వీక్షించేందుకు వచ్చే భక్తులు చలివేంద్రం సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సోదరుడు,యువ నాయకుడు లక్ష్మీకాంత్,రంగస్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు లోన్ కింద బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి

పత్తికొండ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త : రోడ్డు సైడు తోపుడుబండ్ల చిరువ్యాపారులకు మౌలిక సదుపాయాలు కల్పించి ఎలాంటి పూచికత్తు లేకుండా వ్యాపారం చేసుకు నేందుకు లోన్ కింద బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవనం నందు సిపిఐ కార్యాలయం నందు తోపుడుబండ్ల చిన్న వ్యాపారస్తుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి చిన్న వ్యాపారస్తుల సంఘం ఏఐటియుసి చిన్న వ్యాపారుల సంఘం నాయకులు వీరన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎన్ కృష్ణయ్య మాట్లాడుతూ రోడ్డు సైడ్ చిన్న వ్యాపారులకు సొంత ఇళ్లు లేనందున వారు చాలా ఇబ్బందులు పడుతున్నారని వారికి తక్షణమే ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐటియుసి తాలుక అధ్యక్షులు నెట్టికంటయ్య, మాదన్న,రాజప్ప,చిన్న వ్యాపార సంఘం నాయకులు శ్రీనివాసులు,భాస్కర్,ఓబులేషు,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

కొలిచే వారికి కొంగుబంగారం,మహిమాన్వితుడు శ్రీ సిద్దేశ్వరుడు..!

– ఆలూరు తెదేపా మాజీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్

ఆలూరు,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త: ఆలూరు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన హోళగుందలోని కొండగుహల్లో శ్రీ సిద్దేశ్వరుడు కొలిచే వారికి కొంగుబంగారంగా ,మహిమాన్వితుడుగా వెలుగొందుతున్నారని ఆలూరు తెదేపా మాజీ ఇంచార్ జ్ వీరభద్రగౌడ్ అన్నారు. ఆదివారం సాయంత్రం శ్రీ సిద్దేశ్వర స్వామి మహా రథోత్సవం సందర్భంగా రథోత్సవానికి హాజరై కొండగుహల్లో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మాజీ మండల కన్వినర్ ఈరన్నగౌడ్,యువ నాయకుడు బసవ, గవి,రాము తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో రాష్ట్రస్థాయి ఎద్దుల పందెం పోటీలు

క్రిష్ణగిరి,ఫిబ్రవరి18,ప్రభాతవార్త : మండల పరిదిలోని చిట్యాల గ్రామంలో తాతలాలుస్వామి ఉరుసు ఉత్సవాలు 23వతేది నుంచి 25వతేది వరకు జరుగునన్నారు.23వతేదిన గంధం,24వ తేదిన ఉరుసు,25వ తేది న కిస్తీ జరుగునన్నారు.25వ తేదిన రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు జరుగునని గ్రామపె ద్దలు,ఉత్సవ కమీటి సభ్యులు తెలిపారు.పాలపండ్ల ఎద్దుల పందెం పోటీలు జరుగునన్నారు ఈ పోటీల్లో పాల్గొనేవారు రూ 500 ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.ఈ పోటీల్లో గెలుపొందిన వారికి రూ60వేలు,40వేలు,30వేలు,20వేలు,10వేల రూపాయల బహుమతులు అందజేస్తామన్నారు.పాల్గొనే రైతులు 9989028249, 9440637027, 9562025099, 7702630416 నెంబర్లకు పోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చునన్నారు.

నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం

శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి18,ప్రభాతవార్త : శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు హైదరబాద్ వాస్తవ్యులు ఎం.రాజారామ్ కుటుంబ సభ్యులు రూ.1,00,116/-లు విరాళమును సహాయ కార్యనిర్వహణాదికారి ఫణిధరప్రసాద్‌కు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళాలు అందజేసారు. తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతకు అందజేసారు.

మాజీ మున్సిపల్ చైర్మన్ దేశం సులోచన కృషి ఫలించింది

నంద్యాల, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త ప్రతినిధిః మాజీ మున్సిపల్ చైర్మన్ దేశం సులోచన కౌన్సిల్‌లో శానిటేషన్ సిబ్బదికి చెప్పులు, సబ్బులు, అయిల్ తదితర వస్తువులు ఇవ్వాలని కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన అధికారులు దాదాపు రూ.5 లక్షల విలువ చేసే చెప్పులు, అయిల్, సబ్బులు తీసుకువచ్చారు. ఆలస్యం చేయకుండా త్వరగా పంపిణి చేస్తే కాంట్రాక్టు సిబ్బందికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈసందర్ భంగా శానిటేషన్ సిబ్బంది దేశం సులోచనకు ధన్యవాదాలు తెలుపుతూ మేడం హయాంలో మాకు ఎలాంటి సమస్యలు లేకుండా చుసుకున్నారని కొంత మంది సిబ్బంది పేర్కొన్నారు. పేదల సమస్యలు పట్టించుకోవడానికి ముందుంటారని కితాబిచ్చారు.

విగ్రహాలు ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు

చాగలమర్రి,ఫిబ్రవరి18,ప్రభాతవార్త: మండలంలోని మూడురాళ్లపల్లె గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర,శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి,శ్రీ సాయిబాబా,శ్రీ వీరభద్రస్వామి,ఆంజనేయస్వామి విగ్రహ ప్రాణపత్రిష్ఠలతోపాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో దువ్వూరు మండలం సింగనపల్లె గ్రామానికి చెందిన శ్రీ అయోధ్య రామయ్య మహిళా కోలాట బృందం సభ్యులు గురువు రామచంద్రుడు,నాగార్జునల ఆధ్వర్యంలో కోలాటం నిర్వహించారు.ఆలయ నిర్మాణదాత పులి నడిపి చంద్ర ఓబుళరెడ్డి దంపతులు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అక్కడికి వచ్చిన భక్తులందరికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ పూజల్లో గ్రామ పెద్దలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సిఎం కావాలని గూళ్యం గాదిలింగేశ్వర స్వామికి పూజలు

- అధిష్టానం ఆదేశిస్తే ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధం
- ఆలూరులో టిడిపి జెండా ఎగురవేద్దాం
- టిడిపి సీనియర్ నాయకుడు మల్లికార్జున

హాలహర్వి,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త
వచ్చే ఎన్నికల్లో టిడిపి పార్టీ అధికారంలోకి రావాలని,చంద్రబాబునాయుడు సిఎం కావాలని గూళ్యం గాదిలింగేశ్వర స్వామి దేవాలయంలో టిడిపి సీనియర్ నాయకుడు మల్లికార్జున ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం మల్లికార్జున హాలహర్వి మండలంలో పర్యటించారు. గూళ్యం గ్రామంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు టిడిపి సీనియర్ నాయకుడు,ప్రజాసేవకుడు మల్లికార్జునకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపి అధిష్టానం ఆదేశిస్తే ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంతం పూర్తిగా వెనుకబడి ఉందని ఈ ప్రాంతంలో వలసలు ఎక్కువగా ఉన్నాయని ఈ ప్రాంతం అభివృద్ధి ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఈ ప్రాంతంలో వలసల నివారణకు చంద్రబాబు నాయుడు సిఎం అయిన వెంటనే చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. కావున ఆలూరు నియోజకవర్గ ప్రజలు ఈ ఎన్నికల్లో టిడిపి పార్టీకి ఓటు వేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాలహర్వి,గూళ్యం టిడిపి నాయకులు రవికుమార్, కాంత, వెంకట్, నాగరాజు, నవీన్, మోహన్, శేఖర్,అంజి అశోక్, ప్రకాష్, గురుస్వామి, ఈరన్న, వీరేష్, వెంకటేష్, ఈరన్న, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు బయలుదేరిన వైసీపీ నాయకులు

ఆవుకు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్తః రాప్తాడులో ఆదివారం నిర్వహించిన సిద్ధం సభకు ఆవుకు మండలం రామాపురం గ్రామ వైసీపీ నాయకులు నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదేశాల మేరకు భారీ ఎత్తున తరలివెళ్లారు. రాయలసీమ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సిద్ధం సభకు ఆవుకు మండలంలోని ప్రతి గ్రామం నుండి భారీ ఎత్తున తరలివెళ్లారు. ఈసందర్భంగా రామాపురం గ్రామ సర్పంచ్ బండెల రాము మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ప్రజలందరికి నవరత్నాల పేరుతో సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని లబ్దిదారులందరు మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకుంటారని ఆయన తెలియజేశారు. రాబోయే ఎన్నికలోల బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని గెలిపించుకునేందుకు గ్రామ సర ప్చంగా కీలకపాత్ర పోషిస్తానని పార్టీ కోసం సైనికుల్లాగా పనిచేస్తామని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు వడ్డె పుల్లయ్య, మదనగోపాల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పరికరాలు పంపిణి
- లయన్స్‌క్లబ్ సేవలు పేదలకు అంకితం

నంద్యాల విద్య, ఫిబ్రవరి 18, ప్రభాతవార్తః రాష్ట్ర వ్యాప్తంగా లయన్స్‌క్లబ్ సేవలు పేద ప్రజల సంక్షేమానికి తోడ్పడుతున్నాయని లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ నాగేశ్వర్‌యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో రాష్ట్ర ఐఎంఏ మాజీ డా.రవికృష్ణ, అధ్యక్ష కార్యదర్శులు పిట్టం వెంకట సుధాకర్‌రెడ్డి, సోమేసుల నాగరాజు, కార్యదర్శి మామిళ్ళ నాగరాజుల అధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రొగ్రామ్ కో-ఆర్డినేటర్ ఎంపివి రమణయ్య పర్యవేక్షణలో రూ.3లక్షల వ్యయంతో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని వివేకానంద అడిటోరియంలో ఈసేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహానంది రోడ్డులో ఉన్న ఎయిమ్ ఫర్ సేవా బాలికల చాత్రాలయంలో ఉన్న బాలికలకు కిట్‌లు, పెన్సిళ్లు, పెన్నులు పంపిణి చేశారు. దివ్యాంగులకు కుట్టువిషన్లు, చక్రాల కుర్చీలు, వినికిడి యంత్రాలు పంపిణి చేశారు. రావూస్ కళాశాల ప్రిన్సిపాల్ రోడ్డ సుంకయ్య, రత్నకుమార్, కౌట్టి చంద్రశేఖర్, వెంకప్ప సిరిగిరి రమేష్, మల్లిఖార్జునరెడ్డి, నిజాముద్దీన్‌ల సహకారంతో 20 జతల సంక్క కర్రలు దివ్యాంగులకు అందజేశారు. పేద విద్యార్థులకు ఆర్థికసాయాన్ని చంద్రమౌలీశ్వర్‌రెడ్డి యూసుప్‌లు అందజేశారు. వృద్ధాశ్రమానికి 100 కేజిల కందిబేడలను అందజేశారు. ఈభారీ సేవా కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సంస్థల మాజీ చైర్మన్ ఎవిఆర్ ప్రసాద్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

జనసేన-టిడిపి ఆత్మీయ సమన్వయ సమావేశం

మద్దికెర,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త : మండల కేంద్రమైన మద్దికెరలో డిపిఏపి కళ్యాణ మండపం నందు టిడిపి-జనసేన సమన్వయ సమావేశం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి జిల్లా కన్వినర్ ధనుంజయుడు,మాజీ జడ్‌పిటిసి రాజన్నయాదవ్,జనసేన తాలుక ఇంచార్జ్ రాజశేఖర్‌లు మాట్లాడుతూ సిద్ధం సభకు లిక్కర్,బిర్యానికి మండలం నుండి ఒక్కొక్క బస్సుకు కనీసం 30మంది కూడా బయలుదేరని సంఘటన ఆదివారం మనం అధికార పార్టీ నుండి చూడడం జరిగిందన్నారు. వైసిపికి కాలం చెల్లిందని చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రజలు చంద్రబాబుకు ఓటు వేసి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని..సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఇంటికి పంపడానికి కూడా సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెరవలి రామాంజనేయులు,మనోజ్,భరత్,గడ్డం రామాంజనేయులు,గద్దల శాంతరాజ్, విత్తోప, అశోక్, అజయ్‌కుమార్,జయరాం,సాయినగర్ భాషా,జనసేన, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మిని లారీ ఓనర్స్ ఔదార్యం

జూపాడుబంగ్లా,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త: మండల పరిధిలోని తరిగోపుల గ్రామానికి చెందిన మినిలారీ డ్రైవర్ రాజేష్ ఇటీవలే గుండెపోటుతో ఆకస్మికంగా మతి చెందాడు. ఈ విషయం తెలిసిన మిని లారీ ఓనర్స్ మరియు డ్రైవర్లు రాజేష్ కుటుంబాన్ని పరామర్శించి తమ వంతు ఆర్థిక సహాయంగా రూ.22,600లు నగదును అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి రాజశేఖర్‌గౌడ్, పక్కీర్‌సాహెబ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

చిన్నవయసు నుండే అధ్యాత్మికత ఆలవర్చుకోవాలి

ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్తః చిన్న వయసు నుండే అధ్యాత్మికత ఆలవాటుచేసుకొని జీవిస్తే ఎంతో సంస్కారవంతులు అవుతామని ఆళ్లగడ్డ మర్కజ్ ప్రభుత్వ క్వాజీ జాఫర్ సాదిక్, నంద్యాల హదియా సి ఎస్ ఈ మేనేజింగ్ డైరెక్టరు మగ్బుల్ తెలిపారు. ఆదివారం స్థానిక సద్దాం కాలనీ నురాని మసీద్‌లో హదియ సిఎస్ఇ కేరళ, ఉన్మే సల్మాలిల్ బనాత్ ఆధ్వర్యంలో మైనార్టీ చిన్న పిల్లలకు మక్తబ్ జల్సా కార్యక్రమం నిర్వహించారు. ఈసంరద ్భంగా ఖురాన్ హదీస్ గ్రంధాలు, మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర, ఇస్లాం సామ్మొరదాయ పద్ధతులపై విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో నంద్యాల నుండి బండిఆత్మకూరు, గాజులపల్లె, ఆళ్లగడ్డ, దొర్నిపాడు, కోవెలకుంట్ల, సంజామల, చాగలమర్రి, పోరుమామిళ్ళ ప్రాంతాల ముస్లీం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన చిన్నారులకు సీల ్డస్ మెడల్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో జబిర్, జియాన్, తేయిలిబషా, ఇర్షాద్, సాధిక్ కమాల్, నజీర్, నురాని మసీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గన్నారు.

తేరుబజార్‌లో రైతుబజార్ నిరుపయోగం

వత్తికొండ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త : తేరుబజార్‌లో రైతుబజార్ నిరుపయోగంగా ఉందని బిజెపి కిసాన్ మోర్చ నియోజకవర్గ కన్వినర్ సిసి రంగన్న అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుబజార్‌ను అధికారులు గాలికి వదిలేశారన్నారు. అప్పటి మాజీ మంత్రి ఎస్‌వి సుబ్బారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో కూరగాయలు పండించే రైతులు మద్య దళారుల వల్ల నష్టపోతున్నారని ఎంతో బృహత్తరమైన ఆలోచన విధానంతో రైతుబజార్‌ను నిర్మించారన్నారు. అయితే రైతులకు ఏ విధంగా ఉపయోగపడని రైతుబజార్ కనీసం కనిపించకుండ అడ్డంగా బంకులు వేసుకోవడంతో దాని వెనుక పందులు పొర్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబజార్‌కు అడ్డంగా బంకులు వేసుకున్నా అధికారులు చూసీచూడనట్లుగా వదిలేస్తున్నారన్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు రైతుబజారుకు అడ్డంగా ఉన్న బంకులను తొలగించి అక్కడ శుభ్రపరిచి రైతుబజారులో అరుగులను వేయించి చిన్నకారు రైతులు పండించే కూరగాయలు నేరుగా అమ్ముకునే విదంగా వెసులుబాటు కల్పించాలన్నారు.

సిద్ధం సభలతో చంద్రబాబుకు చెమటలు
:-ఎంతమందితో జతకట్టినా వైసిపిని అడ్డుకోలేరు
:-సిద్ధం సభకు భారీగా వెళ్ళిన వైసిపి శ్రేణులు

పెద్దకడబూరు,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త: సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సభలతో టిడిపి అధినేత చం ద్రబాబునాయుడికి చెమటలు పడుతున్నాయని వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ఎంతమందితో జతకట్టినా వైసిపి గెలుపును అడ్డుకోలేరని వైసిపి సీనియర్ నేత,టిటిడి పాలక మండలి సభ్యులు సీతారామిరెడ్డి,వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ పురుషోత్తంరెడ్డి,మండల కన్వీనర్ రాంమోహన్‌రెడ్డిలు అన్నారు.ఆదివారం అనంతపురం జిల్లా రాప్తాడులో జరిగే సిద్ధం సభకు పెద్దకడబూరు మండలం నుండి సీతారామిరెడ్డితో కలిసి ప్రత్యేక వాహనంలో భారీగా తరలివెళ్ళారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్ధం సభలకు వస్తున్న జనాదరణ చూసి చంద్రబాబు జీర్ణించుకోలేక పోతున్నాడని సిఎం అని చూడకుండా జగన్‌పై వ్యక్తిగత దూషణకు దిగడం దారుణమన్నారు.త్వరలో జరిగే అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల్లో టిడిపిని చిత్తుగా ఓడిస్తామన్నారు.పొత్తుల్లో భాగంగా చంద్రబాబు ఎంతమందితో జతకట్టినా వైసిపి సింగిల్‌గానే పోటీ చేస్తుందన్నారు.సిఎం జగన్ గత ఐదేళ్ళ కాలంలో పేదప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలే మరోసారి వైసిపిని అధికారంలోకి తీసుకొస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రామాంజినేయలు,చంద్రశేఖర్‌ఆచారి,బుడ్డా శ్రీరాములు,యోగేంద్ర, మ్రుక్కరన్న,అర్లప్ప,వివిధ గ్రామాల వైసిపి నాయకులు అధిక స ంఖ్యలో పాల్గొన్నారు.

23న అంతర్‌రాష్ట్ర బండలాగుడు పోటీలు

దేవనకొండ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త : మండల పరిధిలోని గుండ్లకొండ గ్రామంలో శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట,ఐదు ధ్వజస్థంబాల ప్రతిష్ట సందర్భంగా ఈ నెల 23వ తేదీన అంతర్‌రాష్ట్ర బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు,గ్రామస్తులు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 22వ తేదీలోపు ఎంట్రీఫీజు రూ.600లు చెల్లించి తమ టీం పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.50వేలు నీలకంఠగౌడ్,రెండో బహుమతి రూ.40వేలు లొడ్డ రాజేష్,ఈ సంజీవగౌడ్,మూడో బహుమతి రూ.30వేలు నరసయ్యగౌడ్(రూ.15వేలు),లొడ్డ కోటేశ్వరరావు(రూ.7500),అమర్‌నాథ్‌రెడ్డి(7500),నాల్గో బహుమతి రూ.20వేలు సుల్తాన్,ఐదో బహుమతి రూ.10వేలు జూటూరు రంగముని అందచేస్తున్నట్లు ఆర్గనైజర్ రామదాసుగౌడ్ తెలిపారు. అలాగే భోజనం,మ్యాట్,మైక్,లైట్ సెట్టింగ్ ఈ రామదాసుగౌడ్ కల్పిస్తున్నట్లు తెలియజేశారు. మరిన్ని వివరాలకు 7658935383,9177593295లను సంప్రదించాలన్నారు.

దళితులకు ద్రోహం చేసిన ప్రభుత్వం
- ఏపి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎడవల్లి రాము

మద్దికెర,,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త : దళితులకు ద్రోహం చేసిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని ఏపి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎడవల్లి రాము ధ్వజమెత్తాడు. మండల కేంద్రమైన మద్దికెరలో గత ఏడురోజుల నుండి ఎస్‌సిలకి ఇంటిపట్టాలు పంపిణీ చేయాలని రిలే నిరాహార దీక్షలు చేస్తున్నటువంటి వారికి మద్దతుగా ఏపి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎడవల్లి రాము నిరాహార దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం చూడం..మతం చూడం..అంటూనే ఎడవల్లి,అగ్రహారం గ్రామాల్లో ఉపాధి హామీ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నటువంటి దళితులను తొలగించిన గొప్ప ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమన్నారు. ఈ సర్వేనంబర్ నందు కేవలం ఎస్‌సిలకు మాత్రమే ఇంటి పట్టాలు పంపిణీ చేయాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రహారం లక్ష్మన్న,టీ అంజి,మల్లేశ్వరమ్మ,తులసి,భాగ్యలక్ష్మి,ఎంకమ్మ,ఎల్‌వసి వెంకటేష్,వెంగళంపల్లి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

దండోర మద్దతు ఉండదు
మతోన్మాద బిజెపితో పొత్తుపెట్టుకున్న టిడిపికి మాదిగ

కర్నూలు న్యూసిటి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్తః మతోన్మాద పార్టీ అయిన బిజెపి పార్టీతో పొత్తుపెట్టుకున్న తెలుగుదేశం పార్టీకి రాయలసీమ మాదిగ దండోర మద్దతు ఉపసంహరించుకున్నట్లు రాయలసీమ మాదిగ దండోర వ్యవస్థాపక అధ్యక్షులు అనంతరత్నం మాదిగ తెలిపారు. రాయలసీమ మాదిగ దండోర కార్యాలయం ఎల్బీజీనగర్ కర్నూలు నందు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల జనవరి 29న రాయలసీమ మాదిగ దండోర మాదిగ ఉప కులాలకు ఎస్సీ, ఎస్టీలకు కేంద్ర ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయ విధానాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై కర్నూలులో జరిగిన తిరుగుబాటు మహాసభ నందు రాయలసీమ దండోర తెలుగుదేశం పార్టీకి 2024లో జరిగే ఎన్నికల్లో తన సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఆ మద్దతును రాయలసీమ మాదిగ దండోర ఉపసంహరించుకుంటుందని పేర్కొన్నారు. టిడిపి మతోన్మాద బిజెపితో పొత్తుపెట్టుకున్న కారణంగా త్వరలోనే ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలి అనేది కమిటీ నిర్ణయిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో రాయలసీమ మాదిగ దండోర ప్రధాన కార్యదర్శి ఎద్దుల త్యాగరాజు, నాగన్న, స్వాములు, విజయ్, వెంకటేష్, బాలు తదితరులు పాల్గొన్నారు.

20న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

దేవనకొండ,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త
ఈ నెల 20వ తేదీన మండల పరిధిలోని గుండ్లకొండ గ్రామంలో శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట,ఐదు ధ్వజస్థంబాల ప్రతిష్ట సందర్భంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు,గ్రామపెద్దలు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 19వ తేదీలోపు ఎంట్రీఫీజు రూ.500లు చెల్లించి తమ జట్ల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.40వేలు ఎన్ సింధూజ,రెండో బహుమతి రూ.30వేలు లొడ్డ క్రిష్ణలింగడు,లొడ్డ రాజు,మూడో బహుమతి రూ.20వేలు లొడ్డ రాజేష్,నాల్గో బహుమతి రూ.10వేలు రామ్‌ప్రసాద్‌గౌడ్,ఐదో బహుమతి రూ.5వేలు జూటూరు హరిశ్చంద్ర,ఆరో బహుమతి రూ.3వేలు శాంతకుమార్‌గౌడ్‌లు అందచేస్తున్నట్లు తెలియజేశారు. భోజనం,మ్యాట్,మైక్,లైట్ సెట్టింగ్ ఈ రామదాసుగౌడ్,షీల్డ్ దాత ఇంద్రంపల్లి వెంకటరాముడు, బహుమతి దాతలకు సన్మానం నరసన్నగౌడ్‌లు చేస్తున్నట్లు తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9381068826,6302871896లను సంప్రదించాలన్నారు.

భూమిల విలువ కోట్లల్లోనే..!?
: స్టేట్‌బ్యాంకు కాలనీలో కబ్జాకు గురి అవుతున్న భూమి మున్సుపాల్టిదే అన్యాక్రాతము కాకుండా కాపాడండి సారూ

నంద్యాల, పిబ్రవరి 18,
ప్రభాతవార్తప్రతినిధి
నంద్యాల పట్టణంలో మున్సుపాల్టికి చెందిన పొలం కబ్జాకు గురిఅవుతున్నదని ప్రతి పక్షాలు పత్రికలు అరచి గీపెట్టుకున్న ప్రభుత్వం మాత్రము అది ప్రవేటు భూమి అంటు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తున్నది. మున్సుపాల్టి భూమిని కాపాడాలని మాజీ యంయల్ఎ భూమా కమీషనరును కోడము జరిగింది.అలాగే జోడ్‌పటిసి సభ ఓయలు గోకులరెడ్డి మున్సుపాల్టి భూమి 2.60 ఎకరాలు ఎంయల్ఎ చోరవతో కబ్జాకు అవతున్నదని అచరుస్తున్నారు. కాని మున్సుపాల్టి కమీషనరు, అలాగే స్థానిక ఎంఎల్ఎ ఈ విషయాన్ని పూర్తిగా

విస్మరించారనే అరోపనులు ఉన్నాయి.దీఏకి తోడు అది మున్సుపాల్టి భూమి కాదని కొందరు ప్రభుత్వం భూమిఅనపి మరికొందరు అంటుండగా అది మున్సుపాల్టికి సంబదించిందనదే అంటు నిరూపించే టెన్ ఒక్ అడంగల్ ఇది.నిజమేఅనడానికి టెన్‌ఒన్ అడంగల్‌లో పట్టాదారు మున్సుపల్ చైర్మన్ అంటు చూపిస్నుది. వివరాలోకి వెళ్లితే నంద్యాల పట్టణంలో స్టేట బ్యాంకు కాలనీలో సమీపములో ఉన్న 2.60సెంట్ల భూమి ఉంది. అయితే ఇటీవల ఈ భూమి కబ్జాలకు గురి అవుతున్నదని మీడియాలో కథనాలు వచ్చాయి.అలాగే మాజీ యంయల్ఎ బూమా ఈవిసయమై కమీషనరుకు పిర్యాదు కూడా చేశారు.అయితే దీనికి మున్సుపాల్టి నోటీలు ఇచ్చిఊరకుందని తెలుస్తోంది అయితే ఇది భూమి ప్రవేటుదని కాదు ప్రభుత్వంనకు సంబందించినదని విబిన్న రీతిలో ఇక్కడ జనము అనుకుంటున్నారు. కాని ఈభూమి సర్వే నెంబరు 2313-1పూర్తి విస్థీరణము 14.42 ఎకరాలుగా ఉంది.సాగు మాత్రము జిరోగా చూపిస్తుంది భూమి స్వబావము పట్టాగా ఉండగా ఖాతానెంబరు 21100003 కాగా పట్టాదారుని పేరుకింద మున్సుపల్ చైర్మన్(మున్సుపల్ చైర్మన్) చూపించడముతో పాటు అనుభవదారుడు కింది పేరు కింది మున్సుపల్ చైర్మన్ అంటు చూపించడము విశేషం అలాగే అనుభవదారుని విస్థీర్ణము 14.42 ఎకరాలు చూపిస్తుంది. అలాగే రిమార్కుల కింద ఏమి చూపించ లేదు దీని బట్టి చూసే్త ఇది ముమ్మాటికి మున్సుపాల్టికి చెందిన భూమిని స్పష్టము అవుతుంది.ఈ అడంగల్‌కు తోడు ఇటీవల వైసిపి ప్రభుత్వం ప్రవేషఎపెట్టి మన భూమి రికార్డులో కూడగా మున్సుపాల్టికి చెందినదిగా చూపిస్తుంది. అందుకే దీనికి అన్యాక్రాతము కాకుండా చూడాల్సిన బాద్యత మున్సుపాల్టిపైన ఉందని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

నా చేత కాదని నీకు నేను చెప్పానా..? వైసిపి టికెట్టు నీకేనా..!? ముందు అది తెలుసుకో..

నంద్యాల, ఫిబ్రవరి 18,ప్రభాతవార్తప్రతినిధి
నంద్యాల తెలుగు దేశం పార్టి తరుపున పోటీ చేయ్యలేని నేను నీకు చెప్పానా. అసలు వైసిపి టికెట్టు నీకే వస్తుందో రాదో ముందుగా దాని కన్ఫాం చేసుకో పిల్ల శిల్పా అంటు నంద్యాల, యంయల్ఎ శిల్పారవిచంద్రకిశోరురెడ్డి తెలుగు దేశం పార్టి జిల్లా అధ్యక్షలు రాజశేఖరు, ఇంచార్జి యన్‌యండి ఫరూక్ తీవ్ర పదజాలతో హెచ్చరించారు.అదివారము స్థానిక తెలుగు దేశం పార్టి కార్యాలయం వారు విలేకర్లతో మాట్లాడుతూ మీ ప త్రికలో నాకు చేత కాదని వ్రాయించడము నీ చేత కాని తనానికి నిదర్శణము అన్నారు. నాకు చేత కాదని మీపత్రికలో ఎలా వ్రాయిస్తావు.తాను టికెట్టు వద్దంటున్నానని అసత వ్యపు కథనాలు ప్రచురించారంటు శిల్పాపై ఘాటు విమర్శలు చేశారు. తాను జుమ్మా మశీదుకు మరమ్మత్తులకు ఇచ్చిన రూ 50లక్షలు నిజంగా మీ ముఖ్యమంత్రికి మైనార్టిల మీద ప్రేమ ఉంటే అ డబ్బులు

ఇప్పించాలని ఫరూక్‌చాలెంజ్ విసిరారు. తెలుగు దేశం హయాంలో మశీదులు షాదీకానాలకు దేవాలయాలు అంజనేయ స్వామి .సాయిబాబా దేవాలయాలకు సహాయం చేసిన ఘనత టిడిపి ప్రభుత్వందే అనా న్నారు. ఒక్క రూపాయల విరాలం ఇవ్వకుండా విమర్శలు చేయడము తగదన్నారు. సెంటు స్థల ం నంద్యాల్లో ఎక్కడ ఇచ్చావో చెప్పు మార్కెట్ యాడుకు నేను శంకుస్థాపన చేస్తే 20 దుఖణాలకు తక్కువ ధరకు ఒక్కోక్క దుఖాణానికి రూ 2వేలు బాడుగ ఇస్తున్నావు. ఇది న్యాయమేనా అంటు నిలదీవారు. రైతులపై ప్రేమ వుంటే ఖాలీ చేసి రైతులకు ఇచ్చే సాహసము చేస్తావా. జిఓలు పంపిస్తాను చూసుకో అంటు ఎమ్మెల్ఎకు సవాల్ విసిరారు. నంద్యాల ప్రజల కోసం ఎన్నో చేశామని అవి మచ్చుకకు సమ్మర్ స్టోరే.జిట్యాంకరు మున్సుపల్ పార్కు టౌన్‌హాలు, మార్కెట్ యాడు, నందమూరి నగరు నీళ్ల ట్యాంకు ప్రభుత్వ అసుపత్రి అదునీకణ ఇలా ఎన్నో చేశామన్నారు. సాయిబాబా అలయం మార్కెట్ యాడుకు నేను స్థలాలు ఇచ్చానా న్నరు.దమ్ముంటే కబా జాకు గురి అయిన రెండు ఎకరాలను కాపాడు అన్నారు. గతంలోనేను పత్మావతి నగరులో జర్నలిస్టులకు 2 సెంట్లు స్థలము కేటాయిస్తే మీ నాయన వాటిని రద్దు చేయించాడని చెప్పారు. దమ్ముంటే కబా జాలకు గురి అయిన భూమిని సా ్వదీనము చేసుకుని జర్నలిస్టులకు ఇవ్వాలని డిమాండు చేశారు. శిల్పాకుటుంబ స్వలాభము కోసం మైనారిల్టను రెచ్చగొట్టుతుందన్నారు.జిల్లా అధ్యక్షలు రాజశేఖరు మాట్లాడుతూ టికెట్టు ఇచి ,న ఫరూక్‌పై టికెట్టు రాని శిల్పా కుటుంబము పనికిమాలిన అబద్దపు రాతలు వ్రాయిస్తు రాక్షసనాందము పొందుతుందన్నారు.

పాలిసెట్-2024 నోటిఫికేషన్ విడుదల

– ఫిబ్రవరి 20 నుండి ధరఖాస్తులు స్వీకరణ

నంద్యాల విద్య, ఫి బ్రవరి 18, ప్రభాతవార్తః
2024-25 విద్యాసంవత స్రానికి రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కళాశాలల్లో వివిధ డిప్లొమో కోర్సుల్లో ప్రవేశం కొరుతున్న అభ్యర్థుల కొరకు పాలిటెక్నిక్ కామన్ ఎంట్రెన్స్ టెస్టు (పాలిసెట్) నోటిఫికేషన్ జారీచేసినట్లు టెక్నికల్ కమిషనర్ చదలవాడ నాగరాణి అదేశాలు జారీచేశారు. ఈమేరకు అన్‌లైన్‌లో ధరఖాస్తులను ఈనెల 20వ తేది నుంచి తీసుకుంటు న్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సి లేదా తత్సమానమైన విద్యార్థులు 2024లో పరీక్షరాసే 10వ తరగతి విద్యార్థులు కూడ ఈ పరీక్షకు అర్హులన్నారు. అన్‌లైన్‌లో ధరఖాస్తు ఫారంకు ఒసి, బిసిలకు రూ.400లు, ఎస్సీ, ఎస్టీలకు రూ.100లు ధర ఖాస్తులు అన్‌లైన్‌లో అప్లయి చేసుకోవచ్చన్నారు. పాలిసెట్ పరీక్ష ఏప్రిల్ 27న ఈపరీక్ష రాష్ట్రమంతటా నిర్వహించబడుతుందని రాష్ట్ర సాంకేతిక విద్యా, శిక్షణామండలి చైర్మన్ పేర్కొన్నారు

యువ న్యాయవాది స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి రంగం సిద్ధం

నందికొట్కూరు,ఫిబ్రవరి 18,ప్రభాతవార్త:

నందికొట్కూరు (ఎస్సీ) నియోజకవర్గం నుండి యువ న్యాయవాది సుధీర్ గాదె స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లుగా తెలిపారు. నందికొట్కూరు మండలం వడ్డెమాన్ గ్రామానికి చెందిన సుధీర్‌గాదె చదువుల నేపథ్యం కలిగిన కుటుంబం నుండి వచ్చిన ఆయన యువతకు ఆదర్శంగా రాజ్యాంగ బద్ధంగా హాక్కులు ఎలా వచ్చాయో తెలపాలనే ఆసక్తితో అసెంబ్లీకి పోటీ చేసి తాడిత పీడిత వర్గాలను చైతన్యవంతం చేసేందుకు రాజకీయ వేదిక అవసరమని అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అందుకు యువత ముందుకు తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత రాజ్యాంగంలో రాసిన విధంగా ఎస్సీ,ఎస్టీ, బీసీ లకు అధికారం దక్కడంలేదని స్వాతంత్రం వచ్చి ఏళ్ళుదాటిన అగ్రవర్ణాల ఆధిపత్యంలో ఉంటు అధికారానికి దూరం అవుతున్నామని కావున విద్యావంతులు, మేధావులు, యువకులు కదిలిరావాలని యువతలో చైతన్యం తెచ్చేందుకు ఎన్నికల్లో పోటీకి సిద్ధం అయ్యాయని ఆయన తెలిపారు. తన తండ్రి గాదె రోషన్న ఉపాధ్యాయునిగా నందికొట్కూరు నియోజకవర్గంలో పని చేశాడని ప్రస్తుతం దేవనకొండలో పని చేస్తున్నారని, ప్రస్తుతం తాను కర్నూలులో జూనియర్ న్యాయవాదిగా చేస్తున్నాని త్వరలో నియోజకవర్గంలో పర్యటించి యువత,మేధావులను, ప్రజలను కలిసి మద్దతు కోరుతానని, ఒక ప్రణాళికను సైతం సిద్ధం చేసినట్లుగా ఆయన తెలిపారు.

జీవితం పై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

కొలిమిగుండ్ల,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:
వివిధ రకాల వ్యాధులతో బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన కొలిమిగుండ్ల మండలంలోని కనకా ద్రిపల్లెలో చోటు చేసుకుంది.కొలిమిగుండ ్ల సీఐ గోపినాథ్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు కనకాద్రిపల్లె గ్రామానికి చెందిన బోయ నారాయణ(71) గత కొంత కాలంగా టీబీ వ్యాధితో బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది ఈనెల 11న విషద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.దీంతో చికిత్స నిమిత్తం నారాయణను కుటుంబ సభ్యులు తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తూ మెరుగైన చికిత్స కోసం అక్కడి వైదు ్యల సూచనల మేరకు అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే నారాయణ కోలుకోలేక ఆసుపత్రిలో మృతి చెందాడని మృతుడి బంధువు తలారి పెద్దఓబులేసు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గోపినాథ్‌రెడ్డి తెలిపారు.

ఇది షాదీఖానానా..? కమ్యునిటిహాలా..!? ఓట్ల కోసం మైనార్టిలను మోసం చేశావు : బిసి

కోవెలకుంట్ల, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :
ఓట్ల కోసం మైనార్టిలను నిలువునా మోసము చేశావునీకు సిగ్గు, దమ్ము,ధైర్యము ఉంటే కమ్యునీటి హాలును షాదీఖానీజివో తెప్పించా లని మాజీ యంయల్ఎ బిసి జనార్దనరెడ్డి ఎంయల ఎ కాటసానిపై సవాల్ విసిరారు. కోవెలకుంట్ల పట్టణ శివారులో 2కిలో మీటర్ల దూరములో నిర్మించి కమ్యునిటీ హాలును అదివారము మాజీ యంయల్ఎ బిసి సందర్శిం చారు. ఈసందర్భము అయన విలేకర్లతో మాట్లాడుతూ కాటసాని ఓట్ల కోసం మైనార్టిలను నిలువునా మోసము చేశారని చెప్పారు. రూ కోటి 20లక్షలు వెచ్చించి ముస్లీంలను దగా చేశారని అరోపించారు. ఇక్కడి నిర్మించిందని షాదీఖానా కాదు కమ్యునిటీ హాలు అయితే ముందుగా భూమి పూజ సమయంలో ఇది షాదీఖాన అంటు నమ్మబలికారు అయితే అక్కడ షాదీఖాన కోసమని ముస్లీంలు స్థలము దానము చేశారని చెప్పారు. అయితే ఇక్కడ షాదీఖానకు బదులుగా కమ్యునిటీ హాలు నిర్మాణము చేపట్టారని చెప్పారు. రోడ్డు అనుకుని ఈదుగా అని ఉంది కాని రూ కోటి 20లక్షలతో నిర్మాణము చేసింది కమ్యునిటీ హాలని చెప్పారు. అది కూడా చాలా సంపూర్తిగా ఉందని చెప్పారు. మీరు నిర్మించింది కమ్యునీటి

హాలే అనుకుందాము అందులో బాత్‌రూంలు పూర్తి స్థాయిలో నిర్మాణము చేయ్యలేదు. దానికి తోడు వరుడు, వదువులకు నిర్మించి రూములకు పై కప్పు ఎక్కడ అలాగే హాలు నిర్మాణము చేశావు మరి అది ఓపన్ హాలు మాదిరిగా ఉందన్నారు. ఇది కేవలము బాటసారులకు కానా,పీనా, సోనాకు మాత్రము ఉపయోగ పడుతుందన్నారు.అలాగే హాలు బండ పరుపు చూశావా ఎడుగు దిగుడా ఉందని అరోపించారు. తన హయంలో కోవెలకుంట్ల నడిబోడ్డు షాదీనాకు నిదులు మంజూరు చేయించారు.అదికూడా మైనార్టి వేల్ఫేరు శాఖనుండి చేయించాను దానిని నిర్మించకుండా ఇక్కడబ షాదీఖాన పేరు చెప్పి ముస్లీంలను మోసము చేసి కమ్యునిటీ హాలు నిర్మాణము చేశావన్నారు. నీకు దమ్ము దౌర్యము, సిగ్గు ఉంటే దీనిని షాదీఖానీగా అదికారికంగామార్పు చేయించాలని సవాల్ విసిరారు,ఇక మీకు మిగిలింది 52 రోజులే అటు తర్వాత వచ్చే మా ప్రభుత్వమే అప్పుడు నాడు నిలిచి పోయిన షాదీఖానకు తిరిగి నిర్మాణము చేసి ముస్లీంలకు అంకితము చేస్తానని చెప్పారు.ఈకార్యక్రమంలో ముస్లీం మైనార్టి సోదరుల అదిక సంఖ్యంలో పాల్గొన్నారు.

ప్రజాసేవకోసమే మా జీవితం అంకితం...

– మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ

ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్తః
భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డిలు ప్రజా సమస్యలు పరిష్కరిస్తు ప్రజాసేవలో ఎంతో అదరాభిమానాలు పొందారని వారి ఆశయ సాధన కోసం ఆళ్లగడ్డ ప్రజల రాబోయే తరాల ప్రజాసేవ కోసం మా జీవితం అంకితం చేస్తామని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ అన్నారు. ఆదివారం పట్టణంలోని జమునా వీధి, వాల్మీకి వీధుల్లో ఆమె భవిష్యత్తుకు గ్యారెంటీ కార్య క్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆళ్లగడ్డ పట్టణంలో గత కొంత కాలంగా భూమా కుటుంబానికి దూరంగా ఉన్న కుటుంబాలను అందరిని కలుపుకొని ముందుకు సాగుతున్నా మన్నారు. ప్రజల వద్దకు వెళ్లునప్పుడు వారు భూమా కుటుంబంపై చూపించే అభిమానాన్ని మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. అలాగే పట్టణంలో పారిశుద్ధ్యం డ్రైనేజీలతో సహా చాల సమస్యలు తిష్ట వేశాయన్నారు. రాబోయే వేసవికి త్రాగునీటి ప్రణాళిక లేకపోవడం, అధికారుల నిర్లక్ష్యం పాలకుల అసమర్థత అన్నారు. టిడిపి ప్రభుత్వంలో అమృత్ పథక ం కింద రూ.120 కోట్లతో పనులు చేయిస్తే నేడు వైసీపీ నాయకులు వాటి ట్యాంకులు కూడ శుభ్రం చేసుకోలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. టిడ్కో నిర్మాణాల్లో నాణ్యత లేదని అలాట్‌మెంట్ కూడ అస్తవ్యస్తంగా ఉందని మౌలిక వసతులు పూర్తిగా కరువయ్యాయ న్నారు. ఆళ్లగడ్డలో వైసీపీ నాయకుల దౌర్జన్యాలు, అరాచకాలు రాజ్యమేలుతున్నా యని అన్ని వ్యాపారాల్లో శాసన సభు ్యనికి కమిషన్లు పోతున్నాయని ఆరోపించారు. రెండు రోజుల క్రితం వైసీపీ కౌన్సిలర్ కుమారుడు మైనర్ బాలున్ని కిడ్నాప్ చేసి చంపివేసేందుకు ప్రయత్నించాడని వైసీపీ నాయకుల అరాచకాలకు అంతులేకుండా పోయిందన్నారు. వైసీపీ నాయకుల ధౌర్జన్యాలతో, దోపిడీలతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారని ఆళ్లగడ్డలో భూమా కుటుంబ పాలన అయితే ప్రజలు ప్రశాంతంగా జీవిస్తారని నమ్మకం ప్రజల్లో కనిపిస్తో ్తందన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో ముందకు సాగుతామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ ఉశేన్‌బాష, నాయకులు శ్రీనివాసరెడ్డి, చింత కుంట్ల శేఖర్‌రెడ్డి, భాస్కర్‌యాదవ్, కెవి సుబ్బా రెడ్డి విద్యాసంస్థల అధినేత కెవి సుబ్బారెడ్డి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ గడ్డ కాదు... రాయలసీమలో రుచులు వేరయ్య

నంద్యాల విద్య, ఫిబ్రవరి 18, ప్రభాతవార్తః
ఒకనాడు రాయలసీమ అంటే ఫ్యాక్షన్ గడ్డగా పేరుందని ఆ పేరు పోయి నేడు రాయలసీమ ప్రాంతమంతా అభివృద్ధి దిశలో పయనిస్తు అందరికి అహ్లాదకరంగా ఉండే వాతావరణంలో నంద్యాల జిల్లా ప్రాంతం అభివృద్ధి చెందడం గర్వకారణంగా ఉందని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నంద్యాల జిల్లా ముఖద్వారంలో ఉదయానంద రెసిడెన్సిలో రాయలసీమ రుచులు అనే సంస్థను ప్రారంభించారు. ఈరాయలసీమ రుచి సంస్థలో రాయలసీమ రుచేలే వేరుగా ఉంటాయని ఆ రుచులు ఆస్వాదించడానికి ప్రతిఒక్కరు ప్రయత్నం చేయాలని ఎంపీ పోచా పేర్కొన్నారు. నంద్యాలలో ఐ లవ్ నంద్యాల లోగో పేరుతో రాయలసీమ రుచులు అనే రెసిరెన్సి సంస్థలో అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందులో ఆత్మీయ అనుబంధంతో కూడినటువంటి సాంప్రదాయ సిద్ధంగా రుచులు ఉంటాయని కలెక్టరేట్ కార్యాలయ సమీపంలో మెడికల్ కళాశాలకు ఎదురుగా ఉన్న ఈసంస్థలో అందరికి అందుబాటులో ఉండే విధంగా అన్నిరకాల వంటలతో పాటు చైనీస్ ఫాస్ట్‌ఫుడ్ కూడ ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో లోకేష్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ళపై అప్రమత్తంగా ఉండండి

నంద్యాల క్రైం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్తః

ప్రపంచం టెక్నాలజిరంగంలో దూసుకుపోతున్న తరుణంలో దీన్ని అదునుగా తీసుకొని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలపారు. ఆదివారం ఆయన జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ మోసపురిత లోన్‌యాప్‌లు, ఉద్యోగ ప్రకటనలు, మెసెజ్‌లో వున్న లింక్‌ను క్లిక్‌చేసి మీ వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా నం. పాస్‌వర్డులు, ఇతర సున్నితమైన సమాచారం పంచుకోవడం ద్వారా సైబర్ నేరగాళ్లు వాటి సహాయంతో బ్యాంకులోని సొమ్మును తెలియకుండానే దొంగలిస్తున్నారన్నారు. తెలియని మొబైల్ నం.నుండి వచ్చే లింక్‌ను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయరాదన్నారు. సమాజంలో నిరుద్యోగం పెరగడం వల్ల మోసపూరిత కంపెనీల పేరుతో వస్తున్నాయని తెలిపారు. ఉద్యోగం ఇప్పిస్తామనే వారిపై అ ప్రమత్తంగా ఉండండి. ప్రతి ఉద్యో గానికి ఒక పద్ధతి ఉంటుంది నోటిఫికేషన్ మొదలుకొని అంతా పద్ధతి ప్రకారం జరుగుతుంది. ప్రస్తుతం ఉద్యోగం అము ్మకోవడం అనేది నేరం లాంటిందని అలాంటి వారు వుంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఉద్యోగం కోసం డబ్బులు అన్‌లైన్‌లో చెల్లించకండి, దళారులను నమ్మి మోసపోకండి అని సూచించారు. మోసగాళ్లు తటస్థపడితే 100కు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

పోలీస్ స్పందన తాత్కాలిక రద్దు: సోమవారం జిల్లా కేంద్రమైన పోలీస్ కార్యాలయంలో జరిగే పోలీస్ స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దుచేస్తున న్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సుదూరు ప్రాంతాల నుండి వచ్చేవారు రావద్దని తెలిపారు.

జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

– వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని బీజేపీ పెద్దల పిలుపు

ఆదోనిటౌన్, ఫిబ్రవరి18, ప్రభాతవార్త;
భారతీయ జనతా పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్న తరుణంలో దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆదోని నుంచి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్ పాల్గొన్నారు. అక్కడ కౌన్సిల్‌లో జరిగిన విషయాలను ఆయన తెలియజేశారు. ఫిబ్రవరి నెల 17, 18వ తేదీల్లో ఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లోని భారత మండపంలో జరగనున్న సమావేశాలకు బీజేపీ జాతీయ అధ్యక్షులు జె.పి.నడ్డా అధ్యక్షత వహించారు. ప్రధాని నరేంద్రమోదీ హాజరై మాట్లాడారన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల్లో బీజేపీ పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు హాజరైన ప్రతినిధులకు వివరించారన్నారు. ఈ సమావేశంలో జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక విషయాలమీద తీర్మానాలను ప్రవేశపెట్టారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సర్వస్వర్మి సర్వ వ్యాప్తి అన్న నినాదంతో అన్ని పార్టీలను కలుపుకొని ఎన్‌డీఏ బలోపేతం చేసి మూడోసారి అధికారంలోకి రావడానికి అవలంభించాల్సిన కార్యాచరణను ఈ సందర్భంగా ప్రకటించడం జరిగిందన్నారు. జాతీయ స్థాయి ఎన్నికలకు ఎన్నికల శంఖారావాన్ని పూరించారన్నారు. గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలని, ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు.

ఎన్నికలకు వైసీపీ శ్రేణులు అన్ని విధాలా సిద్ధం - అంబటి

కొలిమిగుండ్ల,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:
రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొవడానికి వైసీపీ శ్రేణులు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్లుగా వైఎస్సార్‌సీపీ కొలిమిగుండ్ల మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం వైఎస్సార్‌సీపీ రాయలసీమలోని అనంతపురం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సిద్ధం మహాసభకు కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల నుండి వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి ఆధ్వర్యంలో పెద్దఎత్తున తరలివెళ్లారు.మండలంలోని చింతలాయిపల్లె,మదనంతపురం, రాఘవ రాజుపల్లె, తిమ్మనాయునిపేట,బెలుంశింగవరం,గొర్విమానుపల్లె,అంకిరెడ్డిపల్లె తదితర అన్ని గ్రామాల నుండి వైఎస్సార్‌సీపీ నాయకులు,కార్యకర్తలు ప్రత్యేక బస్సులు,ఇతర వాహనాల్లో అనంతపురం జిల్లా రాప్తాడు సిద్ధం మహాసభకు వేలాదిగా తరలివెళ్లారు.ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఎన్నికల రణరంగంలో తలపడటానికి సిద్ధంగా ఉన్నారన్నారు.వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలుపును ప్రతిపక్షాలు ఎన్ని కుటములు కట్టినా ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుమలకు పాదయాత్ర..!

మిడుతూరు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త; గోవింద నామస్మరణతో గోవిందమాల ధరించిన భక్తులు గోవిందా గోవిందా అంటూ భక్తి పారవశ్యంతో ఆపద మొక్కులవాడు అనాథ రక్షకుడు అయిన ఏడుకొండలస్వామి శ్రీ వెంకటేశ్వరస్వామి సన్నిధి తిరుమలకు భక్తులు పాదయాత్రగా తరలివెళ్లారు. మండలకేంద్రమైన మిడుతూరులోని శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయంలో ఇరుముడి కట్టుకున్న గోవిందస్వాములు, వారితో పాటు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు ఆదివారం సాయంత్రం గ్రామంలో ఊరేగింపుగా తరలివెళ్లారు. దాదాపు పది రోజులపాటు 355 కి.మీ. పాదయాత్ర కొనసాగుతుందన్నారు. వీరస్వామి, వెంకటరమణ, బజ్జీల నాగరాజు, వేణుగోపాల్ ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యాలతో పాటు వాహనాలను సమకూర్చి ఇతర దాతల సహాయ సహకారంతో తిరుమలకు భక్తులతో పాదయాత్రగా తరలివెళ్లారు. ప్రతియేడాది ఇలా మిడుతూరు నుంచి వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులతో తిరుమలకు పాదయాత్రగా వెళ్లడం ఆనవాయితీగా మారింది.

కమనీయం శ్రీ సిద్ధేశ్వర స్వామి.. మహారథోత్సవం..!

హొళగుంద,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త
మండల కేంద్రమైన హొళగుందలో కొండగుహల్లో వెలసిన శ్రీ సిద్ధేశ్వర స్వామి మహా రథోత్సవ కార్యక్రమం ఆదివారం సాయంత్రం అశేష జనవాహిని మద్య అంగరంగ వైభవంగా.. కమనీయంగా.. జరిగింది. ఆలయ ధర్మకర్త హెచ్ రాజా పంపన్నగౌడ్,భారత్ యూత్ అధ్యక్షుడు శివన్నగౌడ్,హెచ్ సిద్దార్థగౌడ్‌ల ఆధ్వర్యంలో శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ సిద్ధేశ్వర, సిద్దమ్మలకు ఉదయం నుండే గ్రామస్తులు, మహిళలు,చిన్నారులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. రథోత్సవాన్ని శ్రీ సిద్ధేశ్వర స్వామి దేవాలయం నుండి ఎదురు బసవన్న గుడివరకు భక్తులు లాగారు. రథోత్సవం లాగడానికి భక్తులు పోటీపడ్డారు. రథోత్సవం సందర్భంగా శ్రీ సిద్ధేశ్వరస్వామి గోపురాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. అలాగే తేరుబజార్‌లో కూడా విద్యుత్ దీపాలను అలంకరించారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి సంఘటనలు జరుగకుండ ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు, దేవనకొండ సిఐ శ్రీనివాసులు, పత్తికొండ రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ రథోత్సవంలో మండల ప్రజలే కాకుండ కర్ణాటక రాష్ట్రం నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.